క్లుప్తంగా

మట్టిఖర్చులకు రూ.10వేల అందచేత

గురజాల : నగర పంచాయతీకి చెందిన కాశావరుల రాణీ మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులకు రూ.10వేల రూపాయలు మట్టిఖర్చుల నిమిత్తం మంగళవారం అందించారు. నామినిగా ఉన్న కాశావరుల రమణకుమార్‌కు నగర పంచాయతీ కార్యాలయంలో నగర పంచాయతి చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి , నగర పంచాయతీ కమిషనర్‌లు అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బండి రవికుమార్, సుబ్బారెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

సర్పంచ్‌లు రామిరెడ్డి, హనిమిరెడ్డి



గురజాల : ఏపీలో సంక్షేమ పాలన జరుగుతుందని గోగులపాడు గ్రామ సర్పంచ్ నంధ్యాల రాములమ్మ రామిరెడ్డి , అంబాపురం సర్పంచ్ పాశం హనిమిరెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని గోగులపాడు, అంబాపురం గ్రామాల్లో నూతనంగా మంజూరు అయిన పింఛన్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అర్హతే ప్రమాణీకంగా వారికి పథకాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గోగులపాడు గ్రామ కార్యదర్శి లక్ష్మానాయక్, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

'బిగ్ హెల్ప్' విద్యార్థినులకు చేయూత



మాచర్ల : నియోజకవర్గానికి చెందిన బిగ్‌హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు చైర్మన్ ఎన్ఆర్ఐ ఎస్‌కె చాంద్‌బాషా ఆధ్వర్యంలో ప్రతి ఏడాది విద్యార్థులకు చేయూతనందిస్తూ మంచి విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని పాఠశాల హెచ్‌ఎం ఐవి నాగమణి, ప్రాజెక్టు డైరెక్టర్ తాటి భాస్కరబాబు అన్నారు. మంగళవారం తాటి భాస్కరబాబు ఆధ్వర్యంలో రూ. 15వేల విలువ చేసే దుస్తులు, దుప్పట్లను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి



మాచర్ల : పట్టణంలో ఇండియన్ ఆయిల్ గ్యాస్ కంపెనీ వారికి చెందిన ఇండియన్ కాంపోజిట్ నూతన గ్యాస్ సిలిండర్‌లను పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో గ్యాస్ సిలిండర్‌లను ఆవిష్కరించి మాట్లాడుతూ రాష్ట్రంలో వినియోగదారుల కోసం నూతన పద్ధతిలో గ్యాస్ సిలిండర్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్యాస్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

అచ్చంపేట: విక్టరీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలనీలోని లూథరన్ చర్చి వద్ద బుధవారం ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వైద్య బృందం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ట్రస్టీ సందెపోగు లక్ష్మణబాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దివంగత నాయకులు సందెపోగు సత్యం, సందెపోగు కోటయ్యల జ్ఞాపకార్థం శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యం

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



లబ్ధిదారులకు పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి మేలు చేయటమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారని, అందులో భాగంగానే అనేక సంక్షేమ పథకాలను ప్రతి పేద కుటుంబానికి అందించడం జరుగుతుందని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 8వ వార్డు సచివాలయ పరిధిలో వార్డు కౌన్సిలర్ మందా సంతోష్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలతో పాటు అన్నీ వర్గాలకు మేలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అందులో భాగంగానే ఈ నెలలో పింఛన్‌ను రూ. 2750కి పెంచి వారందరికీ వెలుగు నింపారన్నారు. అదే విధంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్ మంజూరు చేయించి వారోత్సవాలు జరుపుతూ ప్రతి ఒక్కరికీ పింఛన్ అందజేయడం జరుగుతుందన్నారు. వార్డులో నరిశెట్టి కల్యాణ మండపం నుంచి రోప్‌వే కాలనీలో ప్రతి ఇంటికి తిరుగుతూ 375 గృహాలలోని లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా చేకూరిన పథకాలను వివరించి కరపత్రాలను అందించారు. రాబోయే రోజుల్లోనూ ప్రతి గడపకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోనే మేలు జరుగుతుందని, ప్రతి పథకం కొనసాగుతుందని చెప్పారు. గత మూడున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అందజేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి అండగా నిలబడి మరోసారి సీఎం జగన్‌కు జేజేలు పలకాలని కోరారు. పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తుంటే తెలుగుదేశం పార్టీ అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులకు సైతం వారి ఖాతాల్లో నేరుగా నగదు బదిలీ చేయడం జరుగుతుందన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నేటి వరకూ వారి ఖాతాల్లో చూసుకుంటే వారికే తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, బత్తుల ఏడుకొండలు, అబ్దుల్ జలీల్, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, గ్రీనరీ అండ్ బ్యూటీషియన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పలపాటి జాని, లెదర్ కార్పొరేషన్ డైరెక్టర్ బూదాల మరియమ్మ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావుతో పాటు, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కౌన్సిలర్లు పోలా శ్రీను, చంద్ర కుమార్, తేరాల సిద్దయ్య, మాచర్ల సుందరరావు, మాచర్ల చిన ఏసోబు, బి నరసింహారావు, షేక్ సుభాని, కరిముల్లా, మస్తాన్, కో ఆప్షన్ మెంబర్‌లు అల్లి జీవన్, అనంతరావమ్మ, షేక్ యాసిన్, పార్టీ నాయకులు, బొంగురు, రాజుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

కాపు కల్యాణ మండపానికి స్థలం కేటాయింపుపై హర్షం



కేటాయించిన స్థలం వద్ద ప్రభుత్వ విప్ పీఆర్కేకు కృతజ్ఞతలు తెలుపుతున్న కాపు యువత

కారెంపూడి: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాలతో కారెంపూడిలో కాపు కల్యాణ మండపం నిర్మాణానికి రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించారు. స్థానిక దాచేపల్లి ఆర్అండ్‌బీ రహదారి పక్కన 50 సెంట్ల స్థలాన్ని తహసీల్దార్ శ్రీనివాస్ పర్యవేక్షణలో సర్వేయర్ సులేమాన్ ఖాన్ బృందం మంగళవారం సర్వే చేసి కల్యాణ మండపానికి కేటాయించారు. ఎంతో కాలంగా కాపు కల్యాణ మండపం లేక కాపులు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వ విప్ పీఆర్కే గుర్తించి వారి సమస్యను పరిష్కరించారు. ప్రభుత్వ విప్ పీఆర్కే ఆదేశాలతో రెవెన్యూ అధికారులు వివేకానంద స్కూలుకు పడమర వైపు 50 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని సబ్ డివిజన్ చేసి కేటాయించారు. అక్కడున్న చిన్న వివాదాలను సైతం అధికారులు మధ్యే మార్గంగా పరిష్కారం చేశారు. సుమారు 200 మంది కాపుల సమక్షంలో అధికారులు సర్వే పూర్తి చేశారు. కాపు కల్యాణ మండపానికి స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకున్న ప్రభుత్వ విప్ రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలకు

ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు పలిశెట్టి కోటేశ్వరరావు, బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు కర్నా అమరసైదారావు, వైఎస్సార్ సీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య, కిల్లా చెన్నయ్య, కిల్లా కోటేశ్వరరావు, బొమ్మిన హనుమయ్య, కిల్లా కాశి, ఎస్ఎంకే నాయుడు, తోట రంగా తదితరులతో పాటు కాపు సంఘ పెద్దలు ప్రభుత్వ విప్ పీఆర్కేకు, పీవీఆర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఎంతో కాలంగా ఉన్న సమస్య పరిష్కరించారని వారు హర్షం వ్యక్తం చేశారు. అలాగే పోలేరమ్మ గుడి పక్కనే కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కూడా ప్రభుత్వ విప్ పీఆర్కే సహాయ సహకారాలు అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. డీటీ కీర్తి సుధా మాధురి, వీఆర్వో కృష్ణప్రసాద్, సర్వే టీం శ్రమించి స్థలం హద్దులు నిర్ణయించి స్థల కేటాయింపు చేశారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ పీఆర్కే



శివనాయక్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

విజయపురిసౌత్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాచర్ల మండలం చింతలతండా గ్రామానికి చెందిన కేతావత్ శివనాయక్(17) కుటుంబాన్ని ప్రభుత్వ విప్, వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన శివనాయక్ ఈ నెల 2వ తేదీ తెల్లవారు జామున ఒంగోలు వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పీఆర్కే శివ కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేల రూపాయలను అందజేశారు. అలాగే చింతలతండా గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన రమావత్ లచ్చీరామ్‌నాయక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శేరెడ్డి గోపిరెడ్డి, మాచర్ల ఎంపీపీ బూడిద శ్రీను, గ్రామ సర్పంచ్ కేతావత్ శ్రీనునాయక్, ఎంపీటీజీ సీతానాయక్, వైఎస్సార్ సీపీ నాయకులు గబ్బర్ సింగ్, లచ్చునాయక్, రమావత్ పర్షియానాయక్, రమావత్ శ్రీనునాయక్, కృష్ణానాయక్, టి రామిరెడ్డి, ఎస్‌కె మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి



పంపిణీ చేసిన ట్యాబ్‌లతో విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు



విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎంఈఓ రాజు

కారెంపూడి: విద్యాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎక్కడా కూడా ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందని పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువు భారం కాకుండా ప్రభుత్వమే అన్ని భరిస్తోందని ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని పేటసన్నెగండ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, మండల యూత్ నాయకుడు ఉన్నం ఆదిశేషగిరిరావు, గాడిపర్తి పూర్ణయ్య, జవ్వాజి వెంకటేశ్వర్లు, వెన్నపూసల బుల్లెబ్బాయి, మాచర్ల ఏడుకొండలు, మామిడి శేఖర్, అన్నారావు, వాల్మీకి నరేంద్ర తదితరులు మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం దగ్గర నుంచి అన్ని సమకూర్చడంతో పాటు అమ్మ ఒడి పథకం ద్వారా కుటుంబాలకు నగదు సాయం కూడా అందించడం అపూర్వమన్నారు. విద్యార్థులు సౌకర్యాలను వినియోగించుకుని బాగా చదువుకుని ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

డిజిటల్ విద్యకు ప్రాధాన్యం

గురజాల : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో డిజిటల్ విద్యను అందించే విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు సంస్కరణలు తీసుకువచ్చారని ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి అన్నారు. మండల పరిధిలోని గంగవరం గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సైతం కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించే విదంగా చర్యలు చేపట్టారన్నారు.అదే విధంగా విద్యార్థులకు హాస్టళ్లలో ఆరోగ్యవంతమైన భోజనం అందించే విధంగా మెనును తయారు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు షేక్ పీర్ అహ్మద్, గ్రామ సర్పంచ్ బుక్కిశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ గండె చిన్న ఓబయ్య, సీనియర్ నాయకుడు చలవాది నారాయణ, కె రమణ, ప్రిన్సిపల్ జ్యోతి, పాఠశాల కమిటీ చైర్మన్ తదితరులున్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

పిడుగురాళ్ల: సాంకేతిక విద్య విద్యార్థులకు ఎంతో అవసరమని ఎంఈఓ ఓ రాజు అన్నారు. పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ పిడుగురాళ్లల్లో ప్రతిభ కనబరిచిన మీసాల దివ్య, చల్లా నిత్య శ్రీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కింద ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరంలో సాంకేతిక విద్య ఎంతో అవసరమని, రాబోయే రోజుల్లో మరింత సాంకేతికత సాధించే విధంగా విద్యార్థులు అడుగులు వేసేలా ఉపాధ్యాయులు చూడాల్సిన బాధ్యత ఉందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో మండల రిసోర్స్‌పర్సన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ప్రచారపిచ్చి పట్టింది

గుంటూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్



ఆర్డీఓకు వినతిపత్రం అందిస్తున్న స్థానిక ప్రజలు

గురజాల : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రచార పిచ్చి పట్టిందని గుంటూరు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీడొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. గురజాలలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కందుకూరులో 8 మంది, గుంటూరులో ముగ్గురు మృతికి తెలుగుదేశం పార్టీ, నారా చంద్రబాబునాయుడు పూర్తి బాధ్యత వహించాలన్నారు. చీర, చింతపండు, నూనె పంచేందుకు మాజీ ముఖ్యమంత్రి హోదాలో వుండి పంపిణీకి రావడం ఏమిటన్నారు. తొక్కిసలాటలో చనిపోయింది అందరూ నిరుపేదలే నన్నారు. కానుకలు ఇస్తాము రండి అని పిలవడం ఏమిటి ఎప్పుడూ నేను వినలేదన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసి గిఫ్టులు ఇస్తాము రండి అనడం కూడా చట్టరీత్యా నేరమేనన్నారు. మీటింగ్‌కు ఎంతమంది వస్తారు, అన్న వివరాలు ముందుగా పార్టీ నాయకులు పోలీసులకు తెలియచేసే విధంగా చూడాలని మరలా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డీజీపిని కోరతామన్నారు. తొక్కిసలాటలో మృతి చెందిన వారికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారి మృతికి చంద్రబాబు బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్మన్ మన్నెం కన్యాకుమారి ప్రసాద్, చలవాది నారాయణ, కె అంద్రెయ్య, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ కర్రా ప్రగతి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలు కేటాయించేలా చూడాలని వినతి

గురజాల : హిందూ మాల, మాదిగలకు శ్మశాన వాటికలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ కోరారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసీల్దార్, గ్రామ రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హిందూ మాల, మాదిగలకు సత్వరమే శ్మశాన వాటికలు బాగుపరచాలని లేని యెడలా స్థలం సేకరించి శ్మశాన వాటికకు కేటాయించాలన్నారు. అదే విధంగా పల్నాడు జిల్లాలో ప్రతి గ్రామంలో విచారణ జరిపి శ్మశాన వాటిక లేని గ్రామాల్లో సత్వరమే శ్మశాన వాటిక ఏర్పాటుచేసే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి కె అద్దెయ్య, తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.

ఒకే కుటుంబంలో ముగ్గురుకి పింఛన్



నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రఘురామిరెడ్డి



వికలాంగులకు పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ నాలి రామయ్య, పార్టీ నేతలు

దుర్గి: రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబం ..దానికి తోడు ముగ్గురు పిల్లలు మంచానికే పరిమితమైన వేళ తన భర్త చేసే కూలినాలి పనులు పైన జీవన ఆధారం.. మండలం పరిధి అడిగొప్పల గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన అందుగుల రాజు భూలక్ష్మి దంపతులకు ముగ్గురు మగ సంతానం అందుగుల సాల్మన్ రాజు (27), అందుగుల భాను (25), అందుగుల భార్గవ్ (23)వారు పుట్టుకతోనే మానసిక, శారీరక వికలాంగులు వారు పూర్తిగా మంచానికే పరిమితమైనరు. వారికి తల్లి భూలక్ష్మి ఇంటి వద్ద ఉండి వారికి సేవలందిస్తోంది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోని నాయకులు, అధికారులు చుట్టూ తిరిగారు.. కానీ వారు కనికరం లేకుండా మీరు మా పార్టీ వారు కాదని మాకు ఓట్లు వేయలేదని పట్టించుకున్న పాపాన పోలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత స్థానిక సర్పంచ్ నాలి రామయ్య , పలువురు వైఎస్సార్ సీపీ నేతలు వారి కుటుంబ పరిస్థితిని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్థానిక అధికారులను ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందజేయాల్సిన సాయాన్ని అందించాలని అధికారులకు తెలిపారు. స్థానిక గ్రామ సచివాలయ సిబ్బంది వారి నుంచి వివరాలు సేకరించి పింఛన్ వచ్చేలా కృషి చేశారు. పింఛన్ వారోత్సవాల సందర్భంగా మంగళవారం వారి కుటుంబంలోని ముగ్గురు పిల్లలకు ప్రతి ఒక్కరికి రూ. 3000 రూపాయల చొప్పున రూ.9000 రూపాయలను స్థానిక సర్పంచ్ నాలి రామయ్య , వైఎస్సార్ నాయకుల చేతుల మీదగా పంపిణీ చేశారు.



ఈశ్వరమ్మకు పింఛన్‌ను అందజేస్తున్న వలంటీర్

పింఛన్ అందజేత

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలో 6 వార్డులో నివాసం ఉండే పిరస్వాముల ఈశ్వరమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా వలంటర్ అజ్మీర ఝాన్సీ పెదకూరపాడు మండలం కనిగండ్ల గ్రామానికి వెళ్లి పింఛన్‌ను అందజేసింది. అజ్మీర ఝాన్సీ తన సొంత ఖర్చులతో వెళ్లి ఆమెను పలకరించి పింఛన్‌ను అందజేసి పండ్లను అందజేసి త్వరగా కొలుకోవాలని తెలియజేసింది. అజ్మీర ఝాన్సీ అందజేయటంతో పట్టణంలోని పలువురు ఆమెను అభినందించారు.

నూతన పింఛన్ల పంపిణీ

మాచర్ల: పట్టణంలో నూతనంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమని, లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారని మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 11వ వార్డులో కౌన్సిలర్ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడా ప్రభుత్వం రాజీపడకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కృష్ణ బలిజ సంఘం డైరెక్టర్ అంజిబాబు, కౌన్సిలర్ తేరాల సిద్ధయ్య, ఆయా సచివాలయాలకు చెందిన అడ్మిన్‌లు అరుణ, పలువురు నూతన పింఛన్‌దారులు పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

గురజాల : గుట్కా ప్యాకెట్లును స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో (సెబ్) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్న కంటైనర్‌లో గుట్కా ప్యాకెట్లును తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించగా అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉన్నతాధికారుల సమక్షంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.

అన్నదాన సత్రానికి స్థలాన్ని కేటాయించాలని వినతి



ప్రభుత్వ విప్ పీఆర్కేకు వినతిపత్రం అందజేస్తున్న పద్మశాలి వర్గీయులు

మాచర్ల : నియోజకవర్గంలోని రెంటచింతల మండలం సత్రశాలలో పది సంవత్సరాలుగా శివరాత్రి సమయంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తమకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని నియోజకవర్గ పద్మశాలి సంఘ నాయకులు పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు ప్రభుత్వ విప్ పీఆర్కేతో మాట్లాడుతూ స్థలం కేటాయిస్తే సత్రశాల ఆలయ ప్రాంగణంలో అన్నదాన సత్రం నిర్మించుకుంటామని తెలిపారు. వెంటనే స్పందించిన పీఆర్కే రెంటచింతల తహసీల్దార్‌కు ఫోన్ చేసి పద్మశాలి వర్గీయులకు సత్రశాల దేవాలయ ప్రాంతంలో స్థల కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. హర్షం వ్యక్తం చేసిన పద్మశాలి నాయకులు పీఆర్కేను బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పద్మశాలి జిల్లా సంఘ నాయకులు జిసి వీరయ్య, నియోజకవర్గ అధ్యక్షులు గాలి కోటేశ్వరరావు, కార్యదర్శి సూరపల్లి పాపారావు, గాలి కొండలు, జిల్లా సంఘ నాయకులు ఏ.వెంకటకోటయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే సేవలు ఎనలేనివి



ప్రధానోపాధ్యాయురాలు లింగాల ధనలక్ష్మిని సన్మానిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బీసి సంఘ మహిళలు

మాచర్ల : దేశచరిత్రలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా బాధ్యతలు స్వీకరించిన సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డిలు అన్నారు. మంగళవారం వేర్వేరు ప్రాంతాల్లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శతాబ్దంకు పైగా ఆమె సేవలు ఎప్పటికీ గుర్తుంచుకోదగ్గవని వారు చెప్పారు. ఈ సందర్భంగా ఓబిసి మహిళా సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. అనంతరం మదర్ థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను సంఘ సభ్యులు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, అధ్యక్షులు శాంతిరెడ్డి, సభ్యులు జక్కిరెడ్డి మర్రెడ్డి, పాపిరెడ్డి, మోరా భాస్కరరెడ్డి, ఎల్ఐసి బ్రహ్మారెడ్డి ఆవిష్కరించారు.

సావిత్రిబాయి పూలే సేవలు ఎనలేనివి

పిడుగురాళ్ల: సామాజిక సంస్కరణ కర్త, ఎందరో మహిళల జీవితాల్లో అక్షర కాంతులు నింపిన తొలి తరం ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లింగాల ధనలక్ష్మీ అన్నారు. పట్టణంలోని కొండమోడు శివారులోని కేఎన్ఆర్ విద్యా సంస్థలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే తరాలు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆమె మహిళల్లో చైతన్యం తీసుకొని వచ్చిందని, నేడు మహిళలు విద్యా వంతులు అయ్యారంటే అది ఆమె కృషి ఫలితమేనని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కొనేటి నరసింహారావు, బి. మస్తాన్‌రావు, హెల్ప్ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, శ్రీ సాయి కృష్ణ డెంటల్ కేర్ హాస్పటల్ డాక్టర్ దుర్గా, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కోటా సాయికుమార్, పిడుగురాళ్ల పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు లతీఫ, ఉదయ్ తదితరులు ఉన్నారు.